బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో నాయకులు

ఎల్లమ్మ సిద్ధోగానికి రండి

సిరిసిల్ల రూరల్, జనవరి 20: వచ్చే నెల ఫిబ్రవరి 5, 6, 7 తేదీల్లో తంగళ్లపల్లి మండలం బస్వాపూర్‌లో నిర్వహించే ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌ను గౌడ సంఘం మండలాధ్యక్షుడు, బీఆర్ఎస్ నేత తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్ ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్‌లో కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఆయన వెంట నాయకులు మోతె మహేశ్, తాటిపాముల ప్రణయ్ గౌడ్, సత్తు ప్రశాంత్‌రెడ్డి ఉన్నారు.

ప్రశాంత్‌రెడ్డిని ఆశీర్వదించిన రామన్న

బస్వాపూర్‌కు చెందిన బీఆర్ఎస్‌వై నేత సత్తు ప్రశాంత్‌రెడ్డిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆశీర్వదించారు. ప్రశాంత్‌రెడ్డి తన బర్త్‌డే సందర్భంగా కేటీఆర్‌ను కలువగా, ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ సీనియర్ నేతలు తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్, మహేశ్‌యాదవ్, ప్రశాంత్‌రెడ్డి, ప్రణయ్‌గౌడ్ ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 21మందికి జైలు

గాంధీ చౌక్, జనవరి20: డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 21మందికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ శనివారం తీర్పునిచ్చారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ తెలిపిన వివరాల మేరకు.. సిరిసిల్ల పరిధిలో ఈ నెలలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో 50 మంది పట్టుపడగా, వారిని శనివారం కోర్టులో ప్రవేశపెట్టారు. ఇందులో 12 మందికి ఒక రోజు జైలుశిక్ష, ₹3వేల చొప్పున జరిమానా, ఐదుగురికి రెండు రోజులు జైలుశిక్ష, ₹5వేల చొప్పున జరిమానా, ఇద్దరికి రెండు రోజుల జైలుశిక్ష, ₹3వేల జరిమానా, ఇద్దరికి మూడు రోజుల జైలుశిక్షతోపాటు ₹3వేల జరిమానా, 29మందికి ₹3వేల చొప్పున జరిమానా విధించారు. ఎవరూ కూడా మద్యం తాగి వాహనాలు నడపవద్దని పట్టణ సీఐ రఘుపతి కోరారు.

బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణకు ఆహ్వానం

- డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి

సిరిసిల్ల, జనవరి 20: గ్రూప్-1, 2, 3, 4కి సన్నద్ధమయ్యే అభ్యర్థులు బీసీ స్టడీ సర్కిల్ కేంద్రాల ద్వారా అందించే ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని సిరిసిల్ల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 8 నుంచి 20వరకు దరఖాస్తులు స్వీకరించారని, మరోసారి అప్లికేషన్ల గడువు తేదీని ఈ నెల 24 వరకు పొడిగించినట్లు వివరించారు. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో (www.tsbcstudycircle.cgg.gvo.in) దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 27 నుంచి 30వరకు విద్యార్హత పత్రాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్లలో (08723-223004, 93818-88746) సంప్రదించాలని ఆయన సూచించారు.

26 నుంచి శివస్వాముల శివదీక్షలు

వేములవాడ టౌన్, జనవరి 20: వేములవాడ రాజన్న క్షేత్రంలో ఈ నెల 26 నుంచి శివదీక్షలు ప్రారంభమవుతాయని శివదీక్షల గురుస్వామి వాసాలమర్రి గోపి వెల్లడించారు. ఈ ఏడాది వేములవాడలో దాదాపు 400మంది శివదీక్ష తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ మండల దీక్ష 41 రోజులు ఉంటుందని, దీక్షా సమయంలో శివస్వాములు పవిత్రతతో నియమావళిని పాటించాలన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజన్న ఆలయంలో శివదీక్ష తీసుకోవడం ఇక్కడ అనాధిగా వస్తున్న ఆచారమని తెలిపారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల తనిఖీ

కోనరావుపేట: నిజామాబాద్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

కోనరావుపేట, జనవరి 20: అర్హులైన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. కోనరావుపేట మండలం నిజామాబాద్, రామన్నపేట, కమ్మరిపేట తండాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన తనిఖీ చేసి, మాట్లాడారు. గ్రామాలతోపాటు మారుమూల గిరిజన తండాల్లో 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాలని బీఎల్వోలకు సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు తప్పులులేకుండా, ఓటు హక్కు మిస్సింగ్ కాకుండా చూడాలన్నారు. బీఎల్వోలు ఓటరు జాబితాపై నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ నెల 22 వరకు ఓటుహక్కు నమోదు చేసుకోవచ్చని, ఆదివారం సైతం కేంద్రాల్లో బీఎల్వోలు అందుబాటులో ఉండాలన్నారు. ఇక్కడ తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

రుద్రంగిలో 'ఓటరు నమోదు'

రుద్రంగి, జనవరి 20: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూత్ లెవల్ అధికారులతో ఓటరు నమోదు నిర్వహించగా, తహసీల్దార్ శ్రీలత పరిశీలించారు. ఓటు హక్కు నమోదు కోసం బూత్ పరిధిలోని బీఎల్‌వోలు, తహసీల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఇక్కడ ఆర్ఐ నవీన్, బూత్‌లెవల్ అధికారులు ఉన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

గొల్లపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట, జనవరి 20: అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బాధిత కుటుంబానికి భరోసానిచ్చారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఓరుపుల నర్సయ్య తండ్రి మల్లయ్య ఇటీవల మృతి చెందగా, సదరు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రసమయి శనివారం పరామర్శించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, వంతడుపుల సర్పంచ్ కట్ట వెంకటరెడ్డి, నాయకులు చందన్, పత్రి అంజయ్య, రామస్వామి, రాములు, ప్రవీణ్, కనకయ్య, తిరుపతి, లక్ష్మణ్, తిరుపతి, రాములు, ప్రకాశ్, రజినీకాంత్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ చౌక్, జనవరి 20: సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు చూసి మోసపోవద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. వారం రోజుల్లో జిల్లాలో జరిగిన సైబర్ నేరాల వివరాలను ఆయన వెల్లడించారు. లోన్ యాప్, లాటరీ, పార్ట్‌టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం అంటూ, పింక్ వాట్సాప్ పేరుతో మెసేజ్‌లు రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తం గా ఉండాలన్నారు. మీ ప్రమేయం లేకుండా ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పవద్దని సూచించారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే పోగొట్టుకున్న నగదు తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు.

'ఆదర్శ'లో ప్రవేశాలకు ఆహ్వానం

గంభీరావుపేట, జనవరి 20: దమ్మన్నపేటలోని ఆదర్శ పాఠశాలలో ఆయా తరగతుల ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ బొంది రమేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరో తరగతితో పాటు 7, 8, 9, 10వ తరగతుల్లో ఖాళీ ఉన్న సీట్ల కోసం ఫిబ్రవరి 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

'సీఎంఆర్' లక్ష్యాన్ని పూర్తి చేయాలి

కోనరావుపేట, జనవరి 20: రైస్‌మిల్లర్లు ఈ నెల 31లోగా సీఎంఆర్ (కస్టమ్ మిల్లుడ్ రైస్) లక్ష్యాన్ని పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ పేర్కొన్నారు. శనివారం ఆయన కొలనూర్, సిరిసిల్ల, వేములవాడలోని రైస్ మిల్లులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. మిల్లింగ్ చేస్తున్న బియ్యాన్ని పరిశీలించారు. నాణ్యమైన బియ్యాన్ని ఎఫ్‌సీఐకి త్వరగా సరఫరా చేయాలని ఆదేశించారు. ఇక్కడ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేందర్‌రెడ్డి, మేనేజర్ జితేంద్రప్రసాద్ ఉన్నారు.

ప్రణాళికలు అందించండి

సిరిసిల్ల రూరల్, జనవరి 20: తంగళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి గానూ ప్రణాళికలు అందించాలని ఎంపీడీవో లచ్చాలు కోరారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 2024-25 సంవత్సరంలో గ్రామాల్లో నిర్వహించే అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఇక్కడ సూపరింటెండెంట్ విజేందర్‌రెడ్డి, జీపీ కార్యదర్శులు ఉన్నారు.

ఎంపీవోగా ఆరిఫ్

సిరిసిల్ల రూరల్, జనవరి 20: తంగళ్లపల్లి మండల పంచాయతీ అధికారిగా ఎండీ ఆరిఫ్‌ను నియమిస్తూ కలెక్టర్ అనురాగ్ జయంతి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఎంపీవోగా సూపరింటెండెంట్ విజేందర్‌రెడ్డి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తుండగా, ముస్తాబాద్ ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న ఆరిఫ్‌ను తంగళ్లపల్లి మండల కేంద్రానికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే ఎంపీవో బాధ్యతలు స్వీకరిస్తారని ఎంపీడీవో లచ్చాలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

చందుర్తి, జనవరి 20: ఆటో యూనియన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు బత్తుల కమలాకర్ కోరారు. ఈ క్రమంలో శనివారం ఆయన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఆటో కార్మికులకు నెలకు ₹15 వేల జీవన భృతి అందించాలన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కోనరావుపేట, జనవరి 20: మహిళల రక్షణ చట్టాలపై విద్యార్థినులకు అవగాహన ఉండాలని జిల్లా మహిళా సాధికారిత కోఆర్డినేటర్ రోజా పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మహిళా సాధికారతపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికల సంరక్షణ, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, లైంగిక వేధింపులపై ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ కంకణాల సాగర్, దేవిక, అంజలి, తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

సిరిసిల్ల రూరల్, జనవరి 20: బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని సిరిసిల్ల పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. తంగళ్లపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్త బూడిద సంతోష్ తండ్రి దుర్గయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించి, 50కిలోల బియ్యం అందజేశారు. బాధిత కుటుంబ పరిస్థితిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఇక్కడ జాగృతి మండలాధ్యక్షుడు కం దుకూరి రామాగౌడ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సద్ద రోజ, తదితరులు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ గుగులోత్ రమేష్, S/o రామ్‌దాస్, R/o. రుద్రంగి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు H.No. 20-86 మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీరం 234.77 చ.గజాలు, రుద్రంగి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనభాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 20-01-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

EDUCATION

★ Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

గోదాముల నిర్మాణానికి కృషి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- చెక్కపల్లిలో గోదాము ప్రారంభం

వేములవాడ రూరల్: చెక్కపల్లిలో గోదామును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

వేములవాడ రూరల్, జనవరి 20: రైతులకు అందుబాటులో గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లిలో వేములవాడ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గోదామును నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణతో కలిసి శనివారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. గ్రామాల్లో గోదాముల నిర్మాణంతో రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేయవచ్చన్నారు. సహకార సంఘాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అడ్డిక జైపాల్‌రెడ్డి, ఎంపీపీ బండ మల్లేశం, జడ్పీటీసీ ఏశ వాణి, వైస్ చైర్మన్ తూం కాంతరావు, నాబార్డు డీడీ మనోహర్, పాల్గొన్నారు. అలాగే మర్రిపల్లి, మల్లారంలో నిర్వహించిన కృతజ్ఞత ర్యాలీలో విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని చెప్పారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చందుర్తి, జనవరి 20: మండలానికి చెందిన 96మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఇక్కడ ఎంపీపీ బైరగోని లావణ్య, జడ్పీటీసీ నాగం కుమార్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆలయాలకు ఆధ్యాత్మిక శోభ

రాజన్న సిరిసిల్ల, జనవరి 20 (నమస్తే తెలంగాణ): ఈ నెల 22న అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠపనను పురస్కరించుకొని వేడుకలకు ఆలయాలు ముస్తాబవుతున్నాయి. ఈ మేరకు సోమవా రం జిల్లాలోని ఆలయాలన్నీ ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనున్నాయి. ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆ రోజు ఎవరూ మాంసాహారం తినకూడదని, సాయంత్రం ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించాలని అర్చకులు ప్రచారం చేస్తున్నారు. కాగా, సిరిసిల్ల పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆలయ పాలకవర్గం తెలిపింది. ఉదయం 9.30గంటలకు శ్రీ సీతారాములకు అభిషేక కార్యక్రమాలతోపాటు యజ్ఞం, 11నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు భజన కార్యక్రమాలు, మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

₹20కోట్లతో సీసీ రోడ్లు

- మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి
- అభివృద్ధి పనులకు భూమిపూజ

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడుతున్న చైర్ పర్సన్ మాధవి

వేములవాడ, జనవరి 20: మున్సిపల్ పరిధిలో ₹20కోట్లతో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టామని చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 23వ వార్డులో సీసీ రహదారి నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. పట్టణ ప్రజలకు కనీస అవసరాలు కల్పించేందుకు గానూ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కోరగా కేటాయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, ఏఈ నర్మద, కాలనీవాసులు బాబు యాదవ్, నాగుల యాదగిరి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సుంకె పరామర్శ

బోయినపల్లి, జనవరి 20: మానువాడలో కాంగ్రెస్ నాయకుడి దాడిలో గాయపడిన చెందిన బీఆర్ఎస్ యూత్ కార్యకర్తను మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ శనివారం పరామర్శించారు. మానువాడకు చెందిన కాంగ్రెస్ నేత శనివారం అకారణంగా దూషించి దాడి చేయగా, బీఆర్ఎస్ నేత గాయపడ్డాడు. ఈ క్రమంలో ఆయనను సుంకె పరామర్శించారు. ఇలాంటి దాడులకు పాల్పడితే సహించేదిలేదన్నారు.

ఆర్థిక సాయం

ఎల్లారెడ్డిపేట, జనవరి 20: నారాయణపూర్‌కు చెందిన అనుప రాజు ఇటీవల మృతి చెందగా 'మేం బతికేదెట్లా' పేరిట 'నమస్తే తెలంగాణ'లో మూడు రోజుల క్రితం మానవీయ కథనం ప్రచురితం కావడంతో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు సాయం అందించారు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, రూ.10వేలు అందించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ కృష్ణహరి, ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్, నాయకులు పిల్లి కిషన్, మజీద్ తదితరులు ఉన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి

తెలంగాణ చౌక్, జనవరి 20: విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని వాటి సాధన దిశగా అడుగులు వేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని వెంకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గోరుముద్ద కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ ప్రారంభించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న కౌన్సిలర్ కల్లూరి రాజును అభినందించారు. ఇక్కడ డీఈవో రమేశ్‌కుమార్, కౌన్సిలర్ రాజు, ఎంఈవో దూస రఘుపతి, ఎస్ఎంసీ చైర్మన్ కమలాకర్, తదితరులు ఉన్నారు.

విద్యార్థినికి అభినందన

ముస్తాబాద్, జనవరి 20: జిల్లా స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో బంధనకల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పాతూరి ప్రణవి ప్రతిభ చూపి ప్రథమస్థానంలో నిలిచింది. శనివారం పాఠశాలలో ప్రణవిని డీఈవో రమేశ్‌కుమార్ సన్మానించారు. ఈ నెల 29న నిజామాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో ప్రణవి పాల్గొంటుందని హెచ్ఎం రాజ్‌కుమార్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఇల్లంతకుంట, జనవరి 20: దాదాపు 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించే క్రమంలో పట్టుకొని సీజ్ చేశామని ఎస్ఐ దాస సుధాకర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన టేకుమట్ల కుమార్ తన టాటా ఏస్ వాహనంలో రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా, శనివారం వాహన తనిఖీల్లో భాగంగా పట్టుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు సదరు వాహనం, బియ్యం సీజ్ చేశామన్నారు. నిందితుడు కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ సంజీవ రావు, సిబ్బంది ఉన్నారు.

ప్రశాంతంగా నవోదయ ఎంట్రెన్స్ ఎగ్జామ్

తెలంగాణ చౌక్, జనవరి 20: జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశం కోసం శనివారం నిర్వహించిన ఎంట్రెన్స్ ఎగ్జామ్ ప్రశాంతంగా ముగిసిందని డీఈవో రమేశ్‌కుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐదు కేంద్రాలను ఏర్పాటు చేయ గా, 985మంది విద్యార్థులకు 750 మంది హాజరు కాగా 235మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా పరీక్ష సజావుగా జరిగిందని ఆయన చెప్పారు.

వృద్ధులకు మనోధైర్యం కల్పించాలి

వృద్ధులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేస్తున్న కమాండెంట్ శ్రీనివాసరావు

సిరిసిల్ల రూరల్, జనవరి 20: వృద్ధులకు మనోధైర్యం కల్పించడం కోసమే వృద్ధాశ్రమాన్ని సందర్శించి వారితో గడిపామని 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం పద్మనగర్‌లోని శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాన్ని శనివారం వారు సందర్శించారు. తర్వాత వృద్ధులకు పండ్లు, బియ్యం, దుప్పట్లు, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఇక్కడ అసిస్టెంట్ కమాండెంట్ పార్థసారథిరెడ్డి, సీహెచ్ నేమాజీ, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

దివ్యాంగుడి బలవన్మరణం

వీర్నపల్లి, జనవరి20: ఆర్థిక ఇబ్బందులతో ఓ దివ్యాంగుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన వీర్నపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. వీర్నపల్లికి చెందిన జక్కుల లింబాద్రి(36) కూరగాయలు విక్రయించేవాడు. కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులు తలెత్తడం, గతంలో చేసిన అప్పులు తీర్చేమార్గం లేక తీవ్ర మనస్తాపం చెందాడు. ఈ నెల18న మద్దిమల్ల అటవీప్రాంతంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు ఘటనా స్థలానికి చేరుకొని హుటాహుటిన ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్, ఎంపీటీసీ కోరారు.

ఒకరిపై పోక్సో కేసు

వేములవాడ రూరల్, జనవరి 20: ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి బాలికను మోసం చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి వెల్లడించారు. డీఎ స్పీ తెలిపిన వివరాల ప్రకారం.. గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ ప్రేమ పేరుతో వేములవాడ మండలంలోని ఓ గ్రామానికి చెంది న బాలకను పెళ్లి చేసుకుంటానని లొంగ తీసుకొని మోసం చేశాడని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపి విజయ్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు.

నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

బాధిత కుటుంబానికి ₹5లక్షల చెక్కు అందజేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

ముస్తాబాద్, జనవరి 20: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే పాలకవర్గ లక్ష్యమని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పేర్కొన్నారు. పోతుగల్ గ్రామానికి చెందిన జంగ శ్రీనివాస్ గతేడాది నవంబర్ 24న ట్రాన్స్‌ఫార్మర్‌లో ఏర్పడిన విద్యుత్ సమస్యను తొలగించే ప్రయత్నంలో షాక్ వచ్చి అక్కడికక్కడే